క్లుప్తంగా

పోలేరమ్మకు పొంగళ్లు



ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

కొండపి: జరుగుమల్లి మండలం కామేపల్లి గ్రామంలో పోలేరమ్మ తల్లికి భక్తులు ఆదివారం పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఆలయ అర్చకులు పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పొంగళ్లతో గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

సంక్షేమ పథకాలపై అవగాహన



చెంచిరెడ్డిపల్లెలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న పార్టీ నాయకులు

మర్రిపూడి: మండలంలోని కూచిపూడి సచివాలయం పరిధిలోని చెంచిరెడ్డిపల్లెలో మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు ఆదివారం అవగాహన కల్పించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఉప్పెలమూరి చెన్నారెడ్డి, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



ఫోన్ అంజేస్తున్న ఎస్సై ఖాదర్ బాషా

టంగుటూరు: మండలంలోని కందులూరు గ్రామానికి చెందిన ఆవుల రామకృష్ణ పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్సై ఖాదర్‌బాషా తెలిపారు. ఐటీ కోర్ టీమ్ సాంకేతికత సాయంతో సెల్‌ఫోన్‌ను గుర్తించిందని చెప్పారు. ఇప్పటి వరకు టంగుటూరు పోలీసు స్టేషన్ పరిధిలో 85 మందికి సెల్‌ఫోన్లు గుర్తించి అందించామన్నారు. ఐటీ కోర్ టీమ్ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ

టంగుటూరు: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి సహకారంతో, ఐటీసీ, మండల పరిషత్ నిధులతో మల్లవరప్పాడు గ్రామంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ ప్రారంభించారు. వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచి వెంకట్రావు, ఉప సర్పంచి చేవల రామారావు, తుమ్మా మస్తాన్, పంచాయతీ కార్యదర్శి జాన్‌బాషా, గౌతకట్ల వెంకీ, దావులూరి సునీల్, మట్టే అశోక్, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశ పరీక్షకు 544 మంది హాజరు

లింగసముద్రం: మండలంలోని పెదపవనిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి, ఇంటర్మీడియెట్‌లో చేరేందుకు ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఐదో తరగతి ప్రవేశానికి 304, ఇంటర్మీడియెట్‌లో ప్రవేశానికి 240 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ కె.స్నేహలత తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు గ్రామానికి చెందిన గొర్రెపాటి సాంబయ్య మధ్యాహ్నం భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు.

సింగరాయకొండ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఆదివారం నిర్వహించిన ఏపీ బ్రాస్ ఫిఫ్త్ సెట్, ఇంటర్ సెట్ పరీక్షకు జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు భారీగా తరలివచ్చారు. ఫిఫ్త్ సెట్ పరీక్షకు 406 మంది దరఖాస్తు చేసుకోగా 363 మంది, ఇంటర్ సెట్ పరీక్షకు 418 మంది దరఖాస్తు చేసుకోగా 372 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ పి.రమాదేవి వివరించారు. గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 80 సీట్ల చొప్పున ఉన్నాయన్నారు. కాగా ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు సుమారు 1,500 మందికి వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు సహకారంతో భోజన వసతి కల్పించారు. కావలి విజయభారతి ట్రస్టు, పాఠశాల హిందీ టీచర్ షేక్ జరీనాబేగం, సుభానీ దంపతులు మజ్జిగ, మంచినీరు, గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులతో ఏర్పాటైన స్వారోస్ స్వచ్ఛంద సంస్థ మాస్కులు పంపిణీ చేశారు.

సచివాలయాలతో ప్రజల వద్దకే పాలన

- ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని ఏరువారిపల్లిలో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, రూ. 21.8లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే కేంద్రాన్ని, రూ.17.5లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ఆదివారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ దమ్ము వెంకటయ్య, ఎంపీటీసీ మేడం రమణారెడ్డి ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన వచ్చిందన్నారు. చిన్న చిన్న సమస్యలను గ్రామాల్లో ఉన్న సచివాలయాలకు వెళ్లి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలతో రైతులకు సంక్షేమ పథకాలు త్వరితగతిన అందుతున్నట్లు చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం, సొసైటీ అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్లు, మేడం వెంకటేశ్వర్లురెడ్డి, మేడం కృష్ణారెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఆటో జగన్, బిజ్జం వెంకటరెడ్డి, వీరంరెడ్డి చైతన్యరెడ్డి, గొట్టం రాములు, ఖాశిం, మస్తాన్, జి.రాములు, ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



లింగంగుంట్లలో సంక్షేమ పథకాల జాబితా అందజేస్తున్న నేతలు



జగనన్న స్టిక్కర్లు అందజేస్తున్న జెడ్పీటీసీ ఇంటూరి భారతి

హనుమంతునిపాడు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. లింగంగుంట్ల, కొండారెడ్డిపల్లి, వేములపాడు, దొడ్డిచింతల, తదితర గ్రామాల్లో కన్వీనర్లు, వలంటీర్లు నాయకులతో కలిసి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొని స్టిక్కర్లు అంటించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు జాబితాను చదివి వినిపించారు. గతంలో ఇన్ని సంక్షేమ పథకాలు ఇచ్చిన ప్రభుత్వం ఏదైనా ఉందా అని ప్రజలకు చెప్తున్నారు. టీడీపీ పాలనలో నిరుపేదలకు జరిగిన అన్యాయాని, టీడీపీ ప్రభుత్వ హయాంలో నీరు చెట్టు కింద దోసుకోని దాసుకున్న అవినీతిని సొమ్మును ప్రజలకు కళ్లకు కట్టినట్లుగా అర్థమయ్యేలా చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలని కోరారు. ప్రజల ఒప్పందంతో జగనన్నా నీవే మా భవిష్యత్ స్టిక్కర్‌ను గోడకు అంటిస్తున్నారు. కార్యక్రమంలో కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, గృ హసారథుల మండల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, వైస్ ఎంపీపీ కొదమల బెంజి, చెక్కా రాము, కన్వీనర్లు గుంటక రమణారెడ్డి, రామిరెడ్డి, చెక్కా చెన్నయ్య, కోటపాటి మోహన్‌రెడ్డి, రాఘవ రెడ్డి, కలుకూరి చిన్న, వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

పీసీపల్లి: మండల పరిధిలోని చింతగుంపల్లిలో మేకల మాల్యాద్రి, కొండారెడ్డి, పెదయిర్లపాడులో ఓకే రెడ్డి, పీసీపల్లిలో బొర్రారెడ్డి, వెంగళాయపల్లిలో ఏరువ నరసింహం, శీలం సుదర్శనం ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఏ ఇంటికి వెళ్లినా సీఎం జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంతోషంగా ఉన్నారన్నారు. వారి ఇళ్ల వద్దకు మమ్మల్ని అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. అనంతరం స్వచ్ఛందంగా వారి ఇళ్లకు జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లను అంటించుకుంటున్నారన్నారు.

పలేటివారిపాలెం: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని 21 పంచాయతీల్లో సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయా కన్వీనర్ల ఆధ్వర్యంలో విజయవంతంగా సాగుతోంది. మండలంలోని బడేవారిపాలెలం, నూకవరం, అత్తంటివారిపాలెం గ్రామాల్లో జెడ్పీటీసీ ఇంటూరి భారతి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. జగనన్న స్టిక్కర్లు అందించి వచ్చే ఎన్నికల్లో జగనన్నే ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఇంటూరి హరిబాబు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు: మండలంలోని అన్ని గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు–మా నమ్మకం కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. ఆదివారం ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. గత ప్రభుత్వ పాలనకు, ఈ ప్రభుత్వ పాలనకు తేడాలను వివరిస్తూ ఐదు ప్రశ్నల ద్వారా వారి అభిప్రాయాలను సేకరిస్తూ ఇంటింటికీ స్టిక్కర్లను అంటించారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో కూడా వైఎస్ జగన్మోహన్రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలియజేశారు.

గాలివాన బీభత్సం



లింగసముద్రంలో కురిసిన వడగండ్లు



కందుకూరు: కనిగిరి రోడ్డులో కూలిన స్తంభం, చెట్లు

కందుకూరు: ఠారెత్తించే ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు ఆదివారం సాయంత్రం వరుణుడు కాస్త కరుణించాడు. అకస్మాత్తుగా భారీ ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంతో ముంచెత్తాడు. దీంతో వాతావరణం సాయంత్రానికి కూల్‌గా మారిపోయింది. దాదాపు గంటన్నరకు పైగా కురిసిన వర్షంతో పట్టణంలో పలు ప్రాంతాల్లో వర్షం నీరు నిలిచిపోయింది. ఈదురుగాలుల ధాటికి పట్టణంలో పలు చోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేల కూలాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. సకాలంలో స్పందించిన విద్యుత్ సిబ్బంది విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు తీవ్రంగా శ్రమించాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే ఎండతో అల్లాడుతున్న ప్రజలకు వర్షం కాస్త ఊరటనిచ్చినా రైతులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ప్రస్తుతం కొందరు రైతులు మిర్చి కల్లాల్లో ఆరబోసుకుని ఉన్నారు. పలు చోట్ల వరి కోత దశలో ఉంది. ఇటువంటి రైతులు పంటలను కాపాడుకునేందుకు కాస్త ఇబ్బంది పడ్డారు. అలాగే భారీ గాలుల వల్ల అసలే అంతంత మాత్రంగా ఉన్న మామిడి రైతులు మరింత నష్టపోయే ప్రమాదం నెలకొంది. గాలులకు చెట్లకు ఉన్న పిందెలు, కాయలు రాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లింగసముద్రంలో వడగండ్ల వాన


లింగసముద్రం: మండల కేంద్రమైన లింగసముద్రంతో పాటు పలు గ్రామాల్లో ఆదివారం సాయంత్రం వడగండ్లతో వర్షం కురిసింది. లావుగా మంచుముద్దలు పడడంతో పొలాల్లో ఉన్న రైతులు భయాందోళనకు గురయ్యారు. వడగండ్ల వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు వస్తుండడంతో ఎక్కడ పిడుగులు పడతాయోనని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఉరుములు, మెరుపులతో పాటు పెనుగాలులు వీస్తుండడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. వర్షం తగ్గిన తరువాత విద్యుత్ సరఫనాను అధికారులు పునరుద్ధరించారు.

కందుకూరు అర్బన్: పట్టణంలో ఆదివారం ఈదురుగాలులతో కూడిన అకాల వర్షానికి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కనిగిరిరోడ్డులో ఆయ్యప్ప స్వామి దేవాలయం సమీపంలో భారీ చింత చెట్టు విరిగి రోడ్డుకు అడ్డంగా పడటంతో విద్యుత్ స్తంబాలు నేల కొరిగాయి. చుట్టుగుంట రోడ్డులో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌పై పిడుగుపడటంతో విద్యుత్‌కు అంతరాయం కలిగింది. పట్టణ ఏఈ మధుబాబు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మరోలైన్ ద్వారా విద్యుత్‌ను పునరుద్ధరించారు.

గుడ్లూరు: మండలంలో ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులతో కూడిన ఉరుములు మెరుపులు రావడంతో ప్రజలు భయభ్రాంతులకు గురై ఇళ్లల్లో నుంచి బయటకు రాలేదు. గంటపాటు భారీ వర్షంతో పాటు ఈదురు గాలులు బలంగా వేయడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. భారీ వర్షానికి తోడు గాలులు కూడా వేయడంతో మామిడి, పత్తి, మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిలినట్లు రైతులు తెలిపారు. నాలుగు గంటల నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో మండలంలోని అన్ని గ్రామాలు అంధకారంలో ఉండిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

ఉలవపాడు: అకాల వర్షం కారణంగాఇబ్బందులు పడే పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. ఆదివారం సాయంత్రం నుండి కురిసిన భారీ వర్షాలకు , గాలులకు మామిడి కాయలు తడిచి మచ్చలు వచ్చే ప్రమాదం ఉంది. గాలులకు కాయలు ఎన్ని రాలయో సోమవారం ఉదయం తోటలోకి వెళ్లి చూస్తే కానీ నష్టం అంచనా తెలుస్తుందని రైతులు వాపోయారు. జాతీయ రహదారి పై ఉన్న దుకాణాలలో ఉన్న కాయలు కూడా పూర్తి గా తడిచి పోయాయి. వెంటనే ఈ కాయలు మచ్చలు వచ్చి అమ్మకాలు తగ్గే పరిస్థితి ఉందని వ్యాపారులు తెలిపారు. వర్షానికి విద్యుత్ సరఫరా మండలం లోని అన్ని గ్రామాలకు నిలిచిపోయింది. గ్రామాలు అంధకారంలో ఉన్నాయి.

వైభవంగా నరసింహస్వామి చందనోత్సవం



వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో లక్ష తులసి పూజ చేస్తున్న అర్చకులు

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం అక్షర తృతీయ పర్వదినం సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌కు చందనోత్సవం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తికి లక్ష తులసి పూజ చేశారు. కుండా భాస్కరరెడ్డి, సునీత దంపతులు, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, చిన్నా దంపతులు, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ఈఓ పి.కృష్ణవేణి పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని వీక్షించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

చలివేంద్రం ప్రారంభం

పీసీపల్లి: సంఘసేవకులు పాపసాని కిచ్చారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల వద్ద చలివేంద్ర ప్రారంభించారు. పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ తరుపున తన సొంత నిధులతో వైద్యశాలకు వచ్చే పోయే రోగులకు , ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ప్రారంభించారు. మండల పరిధిలోని రామాపురం, బండపాలెం, పాలేటిగంగమ్మ దగ్గర కూడా చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగపడతాయన్నారు. పెరికల వెంకటేశ్వర్లు, ముప్పూరి ఏడుకొండలు, పాలూరి లింగారెడ్డి, సగిలి చెంచిరెడ్డి, రవీంద్ర, తిరుపతిరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యం

- పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వరికూటి అశోక్‌బాబు

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ జెండా ప్రతి గ్రామ గ్రామాన ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని శానంపూడి పంచాయతీ ఎస్సీ కాలనీలోని మాతమ్మ గుడి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండా ఆవిష్కరణలో ఆదివారం సాయంత్రం వరికూటి పాల్గొన్నారు. పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, మాదాల శంకర్, జి.శ్రీహరిరెడ్డి, రావినూతల అంకయ్య, పార్టి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

30న వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



ప్రచార కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ

పామూరు: స్థానిక నెల్లూరు రోడ్డులోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఈనెల 30వ తేదీ ఆదివారం స్వామి 330వ ఆరాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ముండ్లపాటి దొరసానయ్యాచారి, విశ్వబ్రాహ్మణసంఘం మండల అధ్యక్షుడు నొస్సం నాగేంద్రాచారి తెలిపారు. స్థానిక సంఘం కార్యాలయం వద్ద ఆదివారం సాయంత్రం ఆరాధన మహోత్సవ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరాధన మహోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో పోకా నాయుడు, శానంపూడి చంద్రశేఖర్, పెరమన బాలబ్రహ్మం, రేపూరి ప్రభాకర్, దిండు మాధవ రావు, రమేష్ పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ విజయ్‌కుమార్

పామూరు: నానాటికీ పెరుగుతున్న ఎండలు, తీవ్ర ఉక్కపోతతో ప్రజలు వడదెబ్బకు గురవుతున్నారని వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని మండలంలోని బొట్లగూడూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ ఎం.విజయ్‌కుమార్ అన్నారు. వైద్యశాలలో ఆదివారం జరిగిన సమావేశంలో డాక్టర్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగరాదని సూచించారు. సూర్యకిరణాలు, వేడిగాలులకు దూరంగా ఉండేందుకు యత్నించాలన్నారు. గ్రామాల్లోని ప్రజలు వడదెబ్బకు గురికాకుండా వైద్యసిబ్బంది వారిని అప్రమత్తం చేయాలని సూచించారు. సీహెచ్ఓ ఆవుల మురళి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయండి



అర్బన్ హెల్త్ సెంటర్ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి రూరల్: అర్బన్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. 11వ వార్డులోని దేవాంగనగర్‌లో రూ. 80లక్షలతో నిర్మిస్తున్న అర్బన్ ఫ్యామిలీ హెల్త్ సెంటర్ పనులను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ పనుల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఆధునిక సౌకర్యాలతో పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉన్నత లక్ష్యంతోనే పట్టణంలో రెండు అర్బన్ ఫ్యామిలీ కేంద్రాలను ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ సీఎం వద్దకు వెళ్లి మంజూరు చేయించారని తెలిపారు. త్వరలో అర్బన్ రెండు ఫ్యామిలీ కేంద్రాలను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన, సత్వర ఆరోగ్య సేవలు అందిస్తామని వెల్లడించారు. పట్టణంలోని 13వ వార్డులో ప్రజల విన్నపం మేరకు కొండమీద గృహాల వాసుల ప్రజల నీటి సమస్యను పరిశీలించారు. నీటి సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై వాటర్ లైన్ సిబ్బందిని, సచివాలయ సిబ్బందిని చైర్మన్ గఫార్ ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్, స్థానిక నాయకులు మస్తాన్, మొహ్మదా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



చిన్నమల్లవరంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

హనుమంతునిపాడు: మండల పరిధి కూటాగుండ్ల పంచాయతీ పరిధిలోన చిన్న మల్లవరంలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేద మంత్రాల నడుమ స్వామి కళ్యాణం జరిపించారు. గ్రామోత్సవం, మోహిణీ ఉత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ



యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న రవ్వా శ్రీనివాసులు

కందుకూరు అర్బన్: పట్టణంలోని పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే యాచకులకు శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మధ్యాహ్నం బోజనం ప్యాకెట్లు ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ కె. హరికోటేశ్వరరావు, పద్మల కుమారుడు శివకుమార్ పుట్టిన రోజు సందర్భంగా పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. చీదెళ్ల కృష్ణ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

సింగరాయకొండ: మండలంలోని బింగినపల్లి గ్రామంలో సోమవారం ఉదయం 7 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, మండల, గ్రామస్థాయి అధికారులు, పార్టీ నేతలు హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.